క్లుప్తంగా

గోదాదేవికి ప్రత్యేక పూజలు



గోదాదేవికి పూజలు చేస్తున్న అర్చకులు

రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శుక్రవారం గోదాదేవికి ప్రత్యేక పూజలు, క్షేత్రోత్సవం నిర్వహించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పెంచలకోనలో గోదాదేవికి 4 శుక్రవారాలు ప్రత్యేక పూజలు, క్షేత్రోత్సవం, నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా మూడో శుక్రవారం గోదాదేవి ఉత్సవమూర్తికి విశేషాలంకరణ చేసి, తిరుచ్చిపై కొలువుతీర్చి మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణ నడుమ కోనమాఢ వీధుల్లో క్షేత్రోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కర్పూరనీరాజనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 5 గంటలకు పెనుశిల లక్ష్మీనరసింహస్వామికి తిరుప్పావై, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలకు మధుస్వామి, సువర్ణలక్ష్మి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

దక్కిలి: వరి సాగులో సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తిరుపతి వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్త కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని లింగసముద్రం, పలుగోడు గ్రామాల్లో వరి పొలాలను శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా నవంబర్‌లో నాట్లు వేసిన ఆర్‌ఎన్‌ఆర్ 15048 రకం ముందుగా వెన్ను వస్తుందని, దీంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని, అలా జరగకుండా పంట చివరి దశలో ఎకరానికి 20 కిలోలు పొటాష్‌ను ఉదయం 11 గంటలు తరువాత పంటకు వేయాలన్నారు. ఆలస్యంగా నాట్లు వేసిన రైతులు యూరియాతోపాటు పొటాష్ రెండు దఫాలుగా పంటకు వేసుకోవాలని తెలిపారు. శాస్త్రవేత్త బాలహుస్సేన్, వెంకటగిరి ఏఈడీఏ నాగార్జునసాగర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

చిల్లకూరు: స్థానిక ఏపీ గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గురుకుల పాఠశాల పీడీ శ్రీరేష్ ఆధ్వర్యంలో చిల్లకూరు సచివాలయం -1కు చెందిన రెండు జట్లు కబడ్డీ పోటీల్లో తలపడ్డాయి. ఈ పోటీలను సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ శివ, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు.


నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

గూడూరురూరల్: ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎన్నికల అధికారి కోదండరామ్ హెచ్చరించారు. పట్టణంలోని డీఎస్‌ఆర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల ఎన్నికల విధులు నిర్వహించనున్న సెక్టార్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి అధికారికి 10 నుంచి 12 పోలింగ్ కేంద్రాలను కేటాయించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల గురించి శిక్షణలో తెలియజేస్తామని, వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

రైతులకు అవగాహన కల్పించండి

గూడూరురూరల్: రసాయన ఎరువులు, పురుగు మందులు లేని సేద్యం ప్రకృతి వ్యవసాయం అని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రకృతి వ్యవసాయం అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి సూచించారు. పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం గూడూరు, చిల్లకూరు, ఓజిలి మండలాల్లోని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేడు ఎక్కువ మంది పురుగు మందులు, రసాయనాలు లేని ఆహారం తీసుకోవడానికి ఇష్టపడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులను ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపేలా చేయాలన్నారు. ఎన్‌ఎఫ్‌ఏ మల్లికార్జున, మార్కెటింగ్ ఎన్‌ఎఫ్‌ఏ మధు, ఎంటీ తిరుమల, మండల ఇన్‌చార్జి కృష్ణయ్య, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి



వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: నేటి యువత వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు సూచించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన స్వామి వివేనంద విగ్రహాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందస్వామి రామకృష్ణ పరమహంస అడుగుజాడల్లో నడచి ఎంతో మంది యువకుల్లో దేశభక్తిని నింపారని చెప్పారు. మహనీయులు విగ్రహాలు ఏర్పాటు చేసే సదవకాశం తనకు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బీ విజయకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, భాస్కర్ గౌడ్, అజీజ్‌ఖాన్, బీ సుబ్రహ్మణ్యం పరమేష్ పాల్గొన్నారు.

సమరోత్సాహం

మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



బస్సుయాత్రలో పాల్గొన్న అశేష జనం నడుమ నాయకులు



పూలు చల్లుతున్న అభిమానులు



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నేతలకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చి పూల వర్షం కురిపించి, తమ మద్దతు తెలిపారు. అధిక సంఖ్యలో జనం తరలిరావడంతో జనజాతరను తలపించింది. ఈ కార్యక్రమంతో శ్రేణుల్లో సమరోత్సాహం నెలకొంది.

- జనజాతర
- నేతలపై పూలవర్షం
- జయహో నినాదాలతో మద్దతు



అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం/రాపూరు: వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని నేదురుమల్లి బంగ్లా నుంచి పురవీధుల్లో గుర్రపుస్వారీలతో డక్కిలి చేరుకుని, అక్కడి నుంచి రాపూరు వరకు శుక్రవారం జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర మరో జనజాతరను తలపించింది. వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం, రాపూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, పట్టణంలోని 25 వార్డులు, బాలాయపల్లె, కలువాయి మండలాల నుంచి మైనారిటీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పార్టీ నాయకుడు పీ మధుసూదన్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు ఎన్ సురేష్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి ఢిల్లీబాబు, పీ దయాకర్‌రెడ్డి, ఎం రవికుమార్ యాదవ్, పీ జగన్‌మోహన్‌రెడ్డి, కే శ్రీనివాసులురెడ్డి, వీ కార్తీక్‌రెడ్డి, ఎం వెంకటకృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ల ఆధ్వర్యంలో భారీగా జనం తరలివచ్చారు.

జనంతో నిండిన వెంకటగిరి..

బస్సుయాత్రకు ముందు చేనేత ఆత్మీయ సదస్సు నిర్వహించారు. అనంతరం నేదురుమల్లి బంగ్లా వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్, పూలే, వైఎస్సార్ తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అక్కడి నుంచి పోలే రమ్మ ఆలయం వరకు వచ్చే సరికి ఆ ప్రాంత మంతా జనసంద్రమైంది. మరో జనజాతరను తలపించేలా యాత్ర కొనసాగింది. బడుగు, బలహీన వర్గాల మహిళలకు ప్రభుత్వం చేస్తున్న మేలును గుర్తు చేసుకుని బస్సు యాత్రకు సంఘీభావంగా ప్రజాప్రతినిధులకు పూలమాలలు వేసి, స్వాగతం పలికారు. డక్కిలి మీదుగా రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌కు బస్సుయాత్ర చేరుకుంది. అక్కడికి సైదాపురం, కలువాయి, రాపూరు, డక్కిలి మండలాలకు చెందిన వేలాదిమంది కార్యకర్తలు, అభిమానులు చేరుకుని నేతలకు ఘనంగా స్వాగతం పలికారు. రాపూరులో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. జై జగన్.. జైజై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం బహిరంగ సభ కొనసాగింది. సభ ముగిసే వరకు సభకు హాజరైన జనం శ్రద్ధగా నేతలు చేసిన ప్రసంగాలను విని హర్షధ్వానాలు చేశారు. నేతలు బీ పట్టాభిరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, మహిళా నేత దేవికాచౌదరి, వెంకటసుబ్రయ్య తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో తిరుపతి ఎంపీ గురుమూర్తి



నేతలకు గజమాలతో స్వాగతం



బస్సుయాత్రలో జనం కేరింతలు

డక్కిలిలో జనమే జనం

డక్కిలి: వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో డక్కిలి జనంతో కిక్కిరిసిపోయింది. డక్కిలిలోకి యాత్ర ప్రవేశించగానే వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. జనం ఈలలు, కేరింతలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం నారాయణరెడ్డి, సీ శంకర్‌రెడ్డి, పీ దశరథరామిరెడ్డి, బీ కృష్ణ, వేణునాయుడు, ఘట్టమనేని శ్రీనివాసులు నాయుడు, బీ భాస్కర్‌నాయుడు, డీ రవీంద్రారెడ్డి, ఏ మల్లికార్జునరెడ్డి, పార్టీ బాలాయపల్లె మండల కన్వీనర్ వీ కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మోటారు సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జనం



గుర్రపుస్వారీ



నేదురుమల్లికి హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

సామాజిక న్యాయం పాటించిన ఏకైక సీఎం జగన్



నా రాజకీయ జీవితంలో సామాజిక న్యాయం పాటించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే. 70 ఏళ్లుగా రాష్ట్రాన్ని ఎన్నో పార్టీలు, ఎందరో సీఎంలు పరిపాలించారు. అయినా సామాజిక న్యాయం చేకూరలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా అధికారం చేపట్టిన తరువాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి కృషి చేసి, సామాజిక న్యాయం పాటించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నవరత్నాల పథకాలు అమలు చేసి, ప్రతి ఇంటి తలుపు తట్టి మరీ అందిస్తున్నారు. ఈ ఘనత మన జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం.

\- సర్వజ్ఞ కుమార యాచేంద్ర

మహిళలకు అన్న.. జగనన్న



రాష్ట్రంలోని మహిళలను అన్ని విధాలుగా ఆదుకుని, వారికి అన్నగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నదే. రాష్ట్రంలో 4.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ఆయనదే. అయితే ఉద్యోగాలే ఇవ్వలేదని టీడీపీ నేత లోకేష్ మాట్లాడం విడ్డూరం. రుణమాఫీ చేస్తానని ద్వారా మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదే. వాస్తవాలను పక్కన పెట్టి ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్లు విమర్శించడం దుర్మార్గం. పేదలంతా బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలి.

\-పోతుల సునీత, ఎమ్మెల్సీ

సాధికారతను చేతల్లో చూపిన సీఎం



రాష్ట్రాన్ని ఎందరో సీఎంలు పాలించారు. అందరూ సామాజిక సాధికారత గురించి మాట్లాడేవారే కానీ ఎవరూ పాటించలేదు. దేశంలో సామాజిక సాధికారకత సాధించి చూపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే. ప్రతి ఒక్కరూ ఓట్ల కోసం వాడుకునే వారే కానీ ఏనాడు సామాజిక న్యాయం పాటించలేదు. ఐదుగురికి డిప్యూటీ సీఎం పదవి, హోమ్‌మంత్రి, కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ పదవులిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే. రాబోయే ఎన్నికల్లో మనమంతా ఆయన వెంట నడవాలి.

\- సిపాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ

రియల్ హీరో సీఎం జగన్



పెళ్లకూరు: పింఛన్ ఇస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య, సత్యనారాయణరెడ్డి



చిల్లకూరు: పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

నాయుడుపేట: ప్రజాక్షేత్రంలో రియల్ హీరో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపాలిటీలోని లబ్ధిదారులకు పెంచిన పింఛన్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగుసార్లు పింఛన్ పెంచారని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జీ వెంకటక్రిష్ణారెడ్డి, చదలవాడ కుమార్, కౌన్సిలర్లు రవి, అశోక్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే!

పెళ్లకూరు: ఎన్నికల వాగ్దానాలను వందశాతం అమలు చేసిన వైఎస్సార్ సీపీకే మళ్లీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలిసి 5,420 మంది లబ్ధిదారులకు రూ.1.62 కోట్ల పింఛన్ నగదు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలతో పాటు మరో 105 పథకాలను అమలు చేసి, దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే సంజీవయ్య అన్ని ప్రశంసించారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం, వైస్ ఎంపీపీ సుధారాణి, నాయకులు రఘునాయుడు, లింగమనాయుడు, కుమారస్వామి, మాతయ్య, అశోక్, చెంగయ్య, చక్రపాణి పాల్గొన్నారు.

అవ్వాతాతలకు ముద్దుల మనవడు జగన్

చిల్లకూరు: ఇచ్చిన మాటను నిలుపుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతల ముద్దుల మనవడిగా నిలిచి పోతున్నారని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం చిల్లకూరు మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ నగదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటీలు సిఫార్సులు చేసిన వారికే పింఛన్లు అందేవన్నారు. నేడు అర్హత ఉన్న వారందరికీ పారదర్శకంగా పింఛన్ మంజూరు చేస్తున్నారని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు శీనయ్య, గూడూరు ఏఎంసీ చైర్‌పర్సన్ ఓ యమునమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కోటేశ్వరరావు, సర్పంచ్ సీ నారాయణ, ఎంపీడీఓ వెంకటసూర్యసాయి, నాయకులు కే దిలీప్‌రెడ్డి, కే అశోక్, వై అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మళ్లీ ఆదరించాలి

కోట: మాట తప్పని వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పెంచిన పింఛన్ నగదును లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ ఎన్ రమణయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రసాద్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, శ్రీరాంగురుస్వామి, ప్రసాద్,రఘురామయ్య, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

అబద్ధాల బాబును తరిమికొట్టండి

వాకాడు: ప్రతి ఎన్నికల సమయంలో అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబును ఈసారి ఎన్నికల్లో తరిమి కొట్టాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన వాకాడు ఎంపీడీఓ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, పింఛన్ నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపీనాథ్, నాయకులు కోటిరెడ్డి, రవీంద్ర పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ ప్రారంభం

కలువాయి: మండలంలో శుక్రవారం పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. కుల్లూరు గ్రామంలో జెసీఎస్ మండల కన్వీనర్ యజ్ఞపవన్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఆరోగ్య రక్ష

తడ: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలందరి ఆరోగ్యానికి రక్షణ లభిస్తుందని తడ ఎంపీపీ కే రఘురెడ్డి అన్నారు. శుక్రవారం కారూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ ఆమోసుబాబు, డాక్టర్ జయశ్రీదేవి, జేసీఎస్ మండల కన్వీనర్ సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పరీక్షలు

దొరవారిసత్రం: మండలంలోని కల్లూరులో శుక్రవారం జరిగిన రెండోవిడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు వైద్యపరీక్షలు చేసి, మందులు అందజేశారు. పార్టీ మండల కన్వీనర్ ఈ శ్రీనివాసులరెడ్డి, వైద్యాధికారి తరుణ్‌సాయి, డాక్టర్లు నవీన, స్టీఫెన్ నవీన్, సాయిపూజిత పాల్గొన్నారు.

సురక్షకు విశేష స్పందన

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని కోటపోలూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 350 మంది శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు గోపాల్, సాధికారెడ్డి, బాలాజీ, శ్రీనివాసులురెడ్డి , ఏఎంసీ డైరెక్టర్ వీరాస్వామి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీజ, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

పెళ్లకూరు: ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీడీఓ సురేష్‌బాబు అన్నారు. తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూలులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, వీరకుమార్, వైద్యులు డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ ఉమ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సందీప్, డాక్టర్ విష్ణుప్రియ, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆరోగ్యం పదిలం

చిల్లకూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో అందరి ఆరోగ్యం పదిలమని సర్పంచ్ దువ్వూరు మంజులమ్మ అన్నారు. బల్లవోలులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో నాయకులు డి చంద్రశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండాగుంటలో..

గూడూరురూరల్: కొండాగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, సర్పంచ్ కే రమణమ్మ, నాయకులు మస్తాన్‌రెడ్డి, వైద్యులు జనార్దనరెడ్డి, సల్మా, కీర్తి పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడుపుదాం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కటకం దీపిక

నాయుడుపేట: మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడుపుదామని చైర్‌పర్సన్ కటకం దీపిక అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సాధారణ సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడారు. మున్సిపాలిటీలో రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం తదితర పనులను చేపట్టనున్నామన్నారు. అమరాగార్డెన్‌లో రోడ్డు, కాలువలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ సమావేశంలో కోరారు. కమిషనర్ శ్రీనివాసరావ, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు నాగార్జున, డీ రవి, అశోక్, బంగారుబాబు, షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక



చరణ్‌ను సత్కరిస్తున్న టీచర్లు

వాకాడు: వాకాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన జీ.చరణ్ జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలు కేల్ ఇండియాకు ఎంపికైనట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఎం.విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం కళాశాలలో విద్యార్థిని ఘనంగా సత్కరించారు.